త్రిపుర వరద బాధితులకు రెడ్‌క్రాస్ సాయం


గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో గోలి అమరేందర్‌రెడ్డి

నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్1(నమస్తే తెలంగాణ) : త్రిపుర వరద బాధితుల సహాయార్థం గవర్నర్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ జిష్ణు దేవ్‌వర్మ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ తన వంతు సహకారాన్ని అందించినట్లు సంస్థ జిల్లా చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల రెడ్ క్రాస్ సంస్థలు కలిసి 1000 కుటుంబాలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుస్తువులను, వంట సామగ్రిని సిద్ధం చేసినట్లు తెలిపారు. వీటిని త్రిపుర రాష్ట్రానికి తరలించే కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ స్వయంగా తన చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, గవర్నర్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, వివిధ జిల్లా చైర్మన్లు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి

నీలగిరి: సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కొలను శివరాంరెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 1: గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ కొలను శివరాంరెడ్డి సూచించారు. స్థానిక ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై శాంతి సంఘం సభ్యులతో నిర్వహించి న సమావేశంలో చేయాల్సిన ఏర్పాట్లపై సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగ డీఎస్పీ మాట్లాడుతూ సభ్యులు సూచించిన సలహాల మేరకు జిల్లా యంత్రాంగం తరపున వినాయక చవితి శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దగణేశ్ విగ్రహాలు ఏర్పాటు చేసేప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిం చాలన్నారు. శాంతి సంఘం సభ్యులు దెబ్బతిన్నరోడ్లు బాగు చేయాలని, విద్యుత్ వైర్లు ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డానియల్ కుమార్ పాల్గొన్నారు.

కేజీబీవీలో వంట మనిషి పోస్టుకు దరఖాస్తులు

శాలిగౌరారం, సెప్టెంబర్ 1 :మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో వంట చేయుటకు(వంట మనిషి)పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ నాగయ్య ఆదివారం ఒక ప్రటకనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 3 వర కు సాయంత్రం లోపు సంబంధిత పాఠశాల ఎస్ ఓకు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు..

కట్టంగూర్ : కట్టంగూర్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మేక నాగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మందికి వంట చేసే అనుభవం కలిగి ఉండాలన్నారు. అర్హులైన వారు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు దరఖాస్తుకు జతపరిచి ఈ నెల 3వ తేది సాయంత్రం 5గంటల లోపు కేజీబీవీ పాఠశాల ఎస్ఓకు అందజేయాలని పేర్కొన్నారు.

చిట్యాల: పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, సెప్టెంబర్ 1 : చిట్యాలలోని రవి కళాశాల 1991-93 ఇంటర్మీడియట్ బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరికోకరు క్షేమ సమచారం తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన జగన్‌మోహన్‌రావు, రమేశ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరేంద్రకుమార్, గోవర్ధన్‌లను సన్మానించారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోధుమగడ్డ మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చెరుపల్లి శ్రీనివాసు, బెల్లి సత్తయ్య, బొంతల ఉపేందర్‌రెడ్డి, కే.రాములు, నాగరాజు, ఇ.కవిత, కవితారెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

నల్లగొండలో..

రామగిరి : నల్లగొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలీసు లైన్స్ పాఠశాలలో చదివిన 1982-90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నల్లగొండలోని లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంబురం గా గడిపారు. అనాటి ఉపాధ్యాయులు గోపిరెడ్డి, మోహన్‌రెడ్డి, సత్యవతిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న నల్లగొండ పోలీస్‌లైన్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

జిల్లాలో వర్షపాతం ఇలా..

నీలగిరి, సెప్టెంబర్ 1 :నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 8 నుంచి ఆదివారం ఉదయం 8 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 10.94 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో 507.5 మీమీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 355 మి.మీటర్ల వర్షం పడింది. సాధార ణ వర్షపాతం కంటే 43 శాతం తక్కువగా వర్షపాతం నమోదైయింది. జిల్లాలో అత్యధికంగా కేతేపల్లిలో 168.2 మిల్లి మీటర్ల వర్షం కురువగా అత్యల్పంగా గట్టుప్పల్‌లో 35.5 మీమీ వర్షం పడింది. ఆరు మండలాల్లో ప్రమాదకరంగా 21 మండలాల్లో భారీ వర్షం, ఐదు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. కేతేపల్లి 168.2, వేములపల్లి 163.3, చందంపేట154.0, మిర్యాల గూడ 145.2, కొండమల్లేపల్లి 138.9, తిప్పర్తి 134.0, శాలిగౌరారం 126.6, దేవరకొండ 120.9, మాడ్గులపల్లి 107.4, గుర్రంపోడ్ 106.8, తిర్మలగిరి(సాగర్) 106.4, అనుముల 104.7, దామరచర్ల 104.0, నల్లగొండ 103.9, నార్కట్‌పల్లి 101.7, నిడమనూర్ 97.7, పెద్దవూర 97.1, త్రిపురారం 95.1, పీఏపల్లి 85.3, చింతపల్లి 83.7, నకిరేకల్ 82.8, చిట్యాల 76.9, మర్రిగూడ 67.6, గట్టుప్పల్ 35.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

ఎడమ కాల్వలో జారిపడి మహిళ మృతి

నిడమనూరు, సెప్టెంబర్ 1: కాల్వలో జారి పడి మహిళ మృతి చెందింది. ఘటన మండలంలోని వేంపాడు గ్రామం ఆదివారం వద్ద జరిగింది. ఎస్ఐ గోపాల్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ పట్టణానికి చెందిన జిల్లేపల్లి రాములమ్మ(61)తన బాబాయి సత్తమయ్యకు బాగ లేకపోవడంతో సేవ చేసేందుకు 6 నెలల క్రితం మండలంలోని వెంగన్నగూడెం గ్రామం వచ్చింది. ఆదివారం మిర్యాలగూడ తిరిగి వెళ్లే క్రమంలో కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం సాగర్ ఎడమ కాల్వలో దిగింది. అక్కడ కాల్వలో జారిపడడంతో పక్కన్నే ఉన్న వేంపాడు గ్రామస్తులు ఆమెను బయటకు తీసుకువచ్చారు. అప్పటికే రాములమ్మ చనిపోయింది. మృతురాలి కుమారుడు వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కంఠమహేశ్వర ఆలయానికి రూ.50వేల విరాళం

కట్టంగూర్, ఆగస్టు 1 : మండలంలోని ఈదులూరులో నిర్మిస్తున్న కంఠమహేశ్వస్వామి ఆలయానికి మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి రూ.50వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అంతకుముందు ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ, మాజీ ఎంపీటీసీ చింత వెంకటనర్సయ్య. మిట్టపల్లి శివ,పాల్గొన్నారు.

వాన జోరు..వరద హోరు

- జిల్లా వ్యాప్తంగా కురిసిన వాన
- నల్లగొండ అక్కచెల్మలో కూలిన ఇల్లు
- గుట్టపై నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వరద నీరు
- మోతికుంటను పరిశీలించిన అదనపు కలెక్టర్, ఆర్డీఓ

మిర్యాలగూడ రూరల్ : పాలేరువాగు వద్ద వరద ఉధృతికి కుంగి పోయిన వంతెన

నీలగిరి, సెప్టెంబర్ 1: నల్లగొండ జిల్లాలో వర్షం బీభత్సం సృష్టించింది. శనివారం ఉదయం ప్రారంభమైన వాన ఆదివారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా పడింది. కాపురాల, బ్రహ్మంగారి, లతీఫ్‌సాబ్ గుట్టల నుంచి వర్షపు నీరు పెద్ద ఎత్తున రావడంతో పట్టణంలోని పలు కుంటలు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దేవరకొండ రోడ్డులోని మొదుగుళ్లకుంటలో వరద నీరు వచ్చి చేరడంతో కనకదుర్గ కాలనీ, నీలగిరి, హిమగిరి, వసుంధర కాలనీలు అలాగే పానగల్ ఫ్లైఓవర్ సమీపం కాలనీల్లోకి వర్షపు నీరు వచ్చి చేరుతుండడంతో చెరువు కట్టలను తొలగించి నీటిని పంపించారు. పాతబస్తీలోని మోతీకుంట నిండడంతో నిండి ఇండ్లలోని వచ్చి ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో దాన్ని కూడా జేసీబీల సాయంతో కట్టలను తెంచి నీటిని బయటికు పంపారు. అక్కచెల్మ బజారులో శిథిలావస్థ ఇంటిని గుర్తించి ఇంటిలోని కుటుంబ సభ్యులను ఆదివారం ఉదయం నిరాశ్రయుల కేంద్రానికి తరలించారు. వారు బయటకు వెళ్లిన తరువాత సుమారు 11 గంటల ప్రాంతంలో ఆ ఇల్లు కూలిపోయింది.కొటప్ప ముత్తడి నుంచి వర్షపు నీరు బాగా వస్తుండడంతో పాతపల్లె శేషమ్మగూడెం గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు వద్ద నీటి ప్రవహం అధికంగా వచ్చింది. దీంతో అధికారులు అక్కడ సూచికల బోర్డులు ఏర్పాటు చేశారు.

అదనపు కలెక్టర్ పరిశీలన

నల్లగొండ బ్రహ్మంగారి గుట్ట నుంచి వర్షపు నీరు పెద్ద ఎత్తున రావడంతో పాతబస్తీ ప్రాంతంలోని మోతీకుంట నిండిపోయింది. దాంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై కుంటలోని నీటిని బయటకు పంపిచేలా ఏర్పాట్లు చేశారు. ఈ కుంటను అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఆర్డీఓ రవి పరిశీలించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. డ్రైనేజీ, నాలాల్లో ఎక్కడ కూడా చెత్త చెదారం లేకుండా చూడాలని, వరద నీరు సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

కాశీవారిగూడెం వద్ద కాల్వకు గండి

తిప్పర్తి : మండలంలోని గంగన్నపాలెం, ఎర్రగడ్డలగూడెం చెరువులు అలుగు పోస్తున్నాయి. మామిడాల వద్ద గల వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. పంట పొలాల్లోకి నీరు చేరడంతో గండ్లు కొట్టుటకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెర్వుపల్లికి వెళ్లే కాల్వకు కాశివారిగూడెం వద్ద గండి పడింది. దాంతో విషయం తెలుసుకున్న డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ డి.రాజుతో కలిసి పరిశీలించారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

కట్టంగూర్ : భారీ వర్షానికి రహదారులు, పలు అంతర్గత వీధులన్నీ వర్షపు నీటి నిండిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు, ఈదులూరు చెరువు పూర్తిగా నిండి అలుగు పోస్తుంది. కట్టంగూర్ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి తూము పక్కనే చిన్నగండి పడడంతో నీరంతా వృథాగా కిందికి పోతుంది. కట్టంగూర్‌లో పెద్దవాగు, చిన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాల్లోని పత్తి చేలు నీట మునిగిపోయాయి.

శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరి నిండకుండను తలపిస్తుంది. మండలంలోని ఆకారం, ఊట్కూర్ శివారులో పత్తి, వరి పంటలు నీటమునిగాయి. అడ్లూర్ గ్రామ పాఠశాల ఆవరణంలో నిలిచాయి. మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓగోటి మారెమ్మ ఇల్లు పూర్తిగా శిథిలావస్థలోకి చేరడంతో ఏసమయంలో కూలుతుందోనని భయాందోళనకు గురువుతుంది.

కేతేపల్లి ః మండల వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దాంతో పలు గ్రామాల్లో చెట్లు కూలిపోయాయి. నివాస గృహాలపై చెట్లు కూలాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10 భారీ వృక్షాలు కూలిపోయాయి. దీంతో పాఠశాలలోని రెండు గదుల పై కప్పులు పెచ్చులూడే పరిస్థితి ఏర్పడింది. 65 వ నంబరు జాతీయ రహదారి వెంట చెట్లు విరిగి పడటంతో హైమాస్టు లైటు కరెంటు స్తంభం విరిగిపోయింది. కేతేపల్లిలో 4 ఇండ్లు, కొప్పోలులో ఒక ఇళ్లు దెబ్బతినగా కొత్తపేటలో నివాస గృహంపై వేపచెట్టు కూలిపోయింది.గ్రామాల్లో చెరువులు కుంటలు నిడటంతో అలుగు పోస్తున్నాయి. మండల కేంద్రంలో విరిగిన చెట్లను, ప్రభుత్వ పాఠశాలను ఆర్డీఓ రవి పరిశీలించారు. ఆయన వెంట తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

72 గంటలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో 72గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆర్డీఓ కార్యాలయంలో మున్సిపల్, విద్యుత్, పంచాయతీరాజ్, పోలీసు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, ఎంపీడీఓ తదితర శాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ సమాచారం అయినా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలన్నారు. విద్యుత్ కోతలు విధించరాదన్నారు. అనంతరం పట్టణంలోని షాబునగర్, తాళ్లగడ్డ, బంగారుగడ్డ తదితర లోతట్టు ప్రాంతాలను సందర్శించి ఆయా కాలనీవాసులతో మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తాసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ శేషగిరిశర్మ, సీఐలు కరుణాకర్, నాగార్జున, ఎస్ఐలు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

పాలేరువాగు పై కుంగిన వంతెన

మిర్యాలగూడ రూరల్ : ఎడతెరిపి లేకుండా కురవడంతో జనం ఇండ్లకే పరిమితమయ్యారు. మండలంలో వరద నీటితో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తక్కెళ్ల పహాడ్ గ్రామం వద్ద పాలేరు వాగుపై నిర్మించిన వంతెన వరద ఉధృతికి కోతకు గురై కుంగి వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. యాద్గార్‌పల్లి ,తక్కెళ్లపహాడ్ గ్రామాల వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుపై వృక్షాలు పడి పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎంపీడీఓ శేషగిరి శర్మ ఘటన స్థలానికి వెళ్లి చెట్లకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

మిర్యాలగూడ: లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మత్తడి దుంకుతున్న చెరువులు

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు నిండి మత్తడి దుంకుతున్నాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పలు చోట్ల పొలాలు నీటమునిగాయి. రాకపోకలకు అంతరాయం కల్గింది. అనుముల మండలంలోని హాలియా వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా పేరూరు సోమసముద్రం, అనుముల రామసముద్రం, రామడుగు, యాచారం, మారేపల్లి చెరువులు అలుగుపోస్తున్నాయి. పేరూరు సోమసముద్రం చెరువు అలుగు ఉధృతంగా పోయడంతో హాలియా- పేరూరు రహదారిపైకి నీరు రావడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. త్రిపురారం మండలంలో తుంగపాడు బంధం ఉధృతంగా ప్రవహిస్తుంది. కొన్ని వందల ఎకరాలు వ్యవసాయ మోటార్లు నీటమునిగినాయి. పలుగుతండా, నీలాయిగూడెం, అప్పలమ్మగూడెం, ఎస్ఎన్‌పురం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పెద్దవూర మండలంలో శషిలేటి వాగు, బట్టుగూడెం వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తుంగతుర్తి, శిరసనగండ్ల, నాయనివానికుంట, పెద్దవూర చెరువులు మత్తడి దుంకుతున్నాయి.

డిండి ప్రాజెక్టులోకి భారీగా వరద

డిండి : భారీ వర్షానికి డిండి ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు ఎత్తు 36 అడుగులు కాగా నీటి సామర్థ్యం 2.45 టీఎంసీలు. శనివారం సాయంత్రం వరకు డిండి ప్రాజెక్టులో నీటి మట్టం 15 అడుగులు నీటి మట్టం ఉండగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు 30 అడుగులకు చేరింది. పైనుంచి 19వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తుండడంతో సోమవారం ఉదయంలోపే ప్రాజెక్టు ఔట్‌ఫ్లో అయ్యే అవకాశం ఉన్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

మునుగోడు-సోలిపురం రాకపోకలు బంద్

మునుగోడు: వర్షాలు నేపథ్యంలో బొడంగ్ పర్తి వాగు వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మునుగోడు-సోలిపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గతేడాది రూ. 404.50లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి వాగు బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన నేటికి కార్యరూపం దాల్చకపోవడంతో సోలిపురం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిట్యాల : వర్షానికి మండలలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొన్నది. గుండ్రాంపల్లిలో ఏపూరు రోడ్డు ఆంజనేయ స్వామి దేవాలయం ప్రహరీ కూలిపోయింది. గుండ్రాంపల్లిలోని దేవుడి (శ్రీరామలింగేశ్వర స్వామి) చెరువు, పలు చెరువుల్లోకి వర్షం నీరు వచ్చి చేరుతుంది.

చందంపేటలో

చందంపేట : డిండి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో చందంపేట మండలంలోని మన్నెవారిపల్లి బ్రిడ్జి తీవ్రస్థాయిలో ప్రవహిస్తుండడంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. చందంపేట మండలంలోని ముర్పునూతల గ్రామం మీదుగా వాగు దాటకుంట పోలీసులు ట్రాక్టర్‌ను అడ్డుగా పెట్టి అటుగా ఎవ్వరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. డిండి వాగుకు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అత్యవసర సేవల నిమిత్తం సెల్.8885441588కు సంప్రదించాలని తాసీల్దార్ శ్రీనివాస్ కోరారు.

ఔరవాణిలో కూలిన ఇల్లు

నార్కట్‌పల్లి : మండలంలోని జువ్విగూడెం గ్రామ పరిధిలోని గడ్డమీదిబావి కుంట ఆదివారం అలుగు పోసింది. అలాగే ఔరవాణి గ్రామానికి చెందిన నడిగోటి యాదమ్మ ఇల్లు ఆదివారం కూలిపోయింది. తన భర్త చనిపోయాడని, కుమారుడు భిక్షం పక్షవాతంతో బాధపడుతున్నాడని, వితంతు పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్నామని పేర్కొన్నారు. తాము నిరాశ్రయులమయ్యామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలోకి ఇండ్లలో చేరిన వర్షం నీరు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

నకిరేకల్ : ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నకిరేకల్/ నార్కట్‌పల్లి : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రమాదాలు జరుగకుండా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. నకిరేకల్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పై అంతస్తులో వర్షం నీరు లీకేజీ ద్వారా వస్తుందని తెలుసుకొని ఆదివారం ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సోమవారం కూడ వర్షం పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా అధికారుల వరకు సెలవులను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యా సంస్థలకు సోమవారం సెలవు, ప్రజా వాణిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు నార్కట్‌పల్లి అమ్మనబోలు నుంచి శాలిగౌరారం వెళ్లే మార్గ మధ్యలో ఏడుమూట్లబావి చెరువు నుంచి రోడ్డు పైకి వర్షం నీరు రావడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. అట్టి రోడ్డును వారు పరిశీలించారు. అనంతరం మూసీ వాగు నీటిని పరిశీలించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్లు వెంకటేశ్వర్లు, జమీరుద్దీన్,ఎస్ఐ క్రాంతికుమార్, స్పెషల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, కమిషనర్ బాలయ్య, ఏఓ జానీమియ,పాఠశాల ప్రిన్సిపల్ ప్రవంతి పాల్గొన్నారు.

వర్షాలకు అన్ని చర్యలు తీసుకున్నాం

నార్కట్‌పల్లి : జిల్లా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక తాసీల్దార్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరో మూడు రోజుల పాటు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద ప్రవహించే లెవల్ కల్వర్టులు, రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో నార్కట్‌పల్లి మీదుగా గుంటూరు నుంచి విజయవాడకు తరలిస్తున్నట్లు ఎస్పీ శరత్‌చంద్ర పేర్కొన్నారు. జాతీయ రహదారిపై అధిక వాహనాలు ప్రయాణించే క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్‌ను నిబంధనలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుస్తున్నామని తెలిపారు.

దుందుభి వాగు నుంచి డిండి ప్రాజెక్టులోకి వస్తున్న వరద

మునుగోడు : ఉధృతంగా ప్రవహిస్తున్న సోలిపురం వాగు

శాలిగౌరారం : ఆకారంలో నీట మునిగిన పత్తి చేను

కేతేపల్లి : కూలిన చెట్ల తొలగింపును పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి

కట్టంగూర్: అలుగు పోస్తున్న ఈదులూరు చెరువు

త్రిపురారం : విరిగిన విద్యుత్ పోల్ వద్ద మరమ్మతులు చేయిస్తున్న లైన్‌మన్ మోతీలాల్


కేతేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేలకొరిగిన చెట్లు

తిప్పర్తి : కాశివారిగూడెంలో గండి పడిన కాల్వను పరిశీలిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, సెప్టెంబర్ 1 : దేవరకొండ నియోజకవర్గ పరిధిలో వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మట్టి మిద్దెలు, శిథిలావస్థ ఇళ్లల్లో ఉండరాదని సూచించారు. పీఏపల్లి, నేరెడుగొమ్ము మండల పరిధిలోని కృష్ణా వెనుక జలాల సమీపంలో ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ

అడవిదేవులపల్లి అలుగును పరిశీలిస్తున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు

అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 1: భారీ వర్షాలు కురుస్తున్నందున పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ కరుణాకర్‌రావు అన్నారు. మండలంలోని గిరిజన బాలుర వసతిగృహాన్ని, గ్రామ పరిధిలోని చెరువు అలుగు కాల్వను ఆదివారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ మోహసిన్‌బిన్ అహ్మద్ ఉన్నారు

శిథిలావస్థ ఇండ్లలో ఉండొద్దు:తాసీల్దార్ శ్రీనివాస్

త్రిగూడ,సెప్టెంబర్ 1: వర్షాలు కురుస్తున్నందున శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఎవరూ ఉండొద్దని తాసీల్దార్ బక్క శ్రీనివాస్ సూచించారు. ఆదివారం ఆయన ఎంపీడీఓ జి.చిన మునయ్యతో కలిసి మండలకేంద్రంలోని పలు ఇండ్లను పరిశీలించి అందులో నివాసం ఉంటున్న వార